ధనార్జనే ధ్యేయంగా కనీస విషయ పరిజ్ఞానం లేకున్నా వారు అమ్మినదే ఎరువులు, పురుగుమందులు. కనీస అర్హత లేకపోయినా ఎరువుల శాస్త్రీయ నామాలు తెలియకున్న ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రైతులకు కష్టాన్ని కాచేస్తున్న రైతు అగ్రో సేవా కేంద్రం పై తవ్వే కొద్ది తప్పులు, అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం 16 సెప్టెంబర్ 2024

# నిబంధనలన్నీ తూచ్..



## లైసెన్స్ ఒకరిది... అమ్మేది ఇంకొకరు

## నిబంధనలన్నీ కాగితాలికే పరిమితమా?

## తవ్వే కొద్దీ తప్పులు..

## కప్పిపుచ్చుకునేందుకు అగచాట్లు

8 లో

# ఖమ్మంలో పొంగులేటి పర్యటన



**ఖమ్మం టౌన్, సెప్టెంబరు 15, ప్రజాజ్యోతి:**

ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీ పీఎస్ఆర్ రోడ్, శ్రీనివాసనగర్, ముస్తఫానగర్, టీడీపీ ఆఫీస్ రోడ్, వీడియోస్ కాలనీ, బురహాన్ పురం, ఎఫ్ సీ ఐ గోదాం , ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా, శ్రీరామ్ నగర్ - 2 లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ... పూజల అనంతరం ఆయా మండపాలకు విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.



# వినాయక నిమజ్జన సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**గణేష్ శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి**

**గణనాథులను దర్శించుకున్న మంత్రి**



ఖమ్మం, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి: వినాయక నిమజ్జనం సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం ఖమ్మం నగరంలో పలు ప్రాంతాల్లో ప్రతిష్టించిన గణనాథులను రాష్ట్ర రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌరసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. మంత్రి ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి గొల్లగూడెం రోడ్ లోని శ్రీ సత్యసాయి నగర్, శ్రీనివాస్ నగర్, ముస్తఫా నగర్, విద్యా నగర్, టి.డి.పి. కార్యాలయం రోడ్, వి.డి.ఓస్ కాలని, ఎఫ్.సి. ఐ. గోడౌన్, ఖమ్మం రూరల్ లోని పెద్ద తండ, శ్రీరామ్ నగర్ కాలని -2 లోని గణేష్ మండపాల్లో ప్రతిష్టించిన గణానాథులను దర్శించి పూజలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు నవరాత్రులుగా వినాయకున్ని భక్తిశ్రద్ధలతో పూజించారని, ఆ వినాయకుడు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు అనేక ఆకాంక్షలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోరికలు, ఆశలు నెరవేర్చేలా ఆ వినాయకుడు ప్రభుత్వానికి అవసరమైన శక్తి సామర్థ్యాలు అందించాలని, భగవంతుడైన వినాయకుని ఆశీస్సులు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వినాయక నిమజ్జనాన్ని అందరు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా యువత అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాలను నివారించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల నరేందర్, రాపర్తి శరత్, దొడ్డా నగేష్, నాయకులు తుళ్ళూరు బ్రహ్మయ్య, కొప్పుల చంద్ర శేఖర్, షేక్ మియా భాయ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని పూజలో పాల్గొన్న మట్టా.



సత్తుపల్లి సెప్టెంబర్15 ప్రజా జ్యోతి.: వినాయక పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని గంగారం గ్రామం లో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. గ్రామస్తులంతా కలిసి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథని ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకొని, ఆనందంగా ఉండాలన్నారు. సుమారు 2500 మందికి అన్నదానం ఏర్పాటు చేయటం అభినందనీయమని, సాంస్కృతికి, సాంప్రదాయాలకు భారతదేశపు పుట్టినిల్లు అని, ఇలాంటి వాతావరణం లో అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేయటం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ మాజీ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) దాసరి మధుమోహన్ రెడ్డి, కోలగట్ల చెన్నారావు, సాయి, కావేటి అప్పారావు, చిమట వెంకటేశ్వరరావు, కోటమర్తి రమేష్, నడ్డి రాంబాబు, కాలసాని నాగేశ్వరరావు, సూరిశెట్టి శీను, పాకనాటి జగదీష్, ఎలబాక సాయి, చిన్ని వెంకటేశ్వరరావు, కోట మట్టి జవహర్లాల్, పాకనాటి రాములు, సుగ్గుల బాబురావు, గొర్ల అప్పి రెడ్డి, డాక్టర్ జనార్ధన్, రాజమండ్రి సత్యనారాయణ,ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# స్మార్ట్ కిడ్జ్ ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతీ పూజ.





సరస్వతి దేవి ఆశీస్సులు కోసం చిన్నారుల ప్రత్యేక పూజలు.

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం బ్యాంక్ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో చిన్నారులకు సరస్వతీ పూజ సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. గణేష్ మండపంలో అర్చకులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించి సరస్వతీమాతకు, గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 150 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి వేదమంత్రాలతో సాంప్రదాయకరంగా పూజలతో చిన్నారులకు దీవెనలు అందించారు.ఈ అక్షరాభ్యాస క్రతువుకు కావలసిన పూజా సామాగ్రిని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అందజేశారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ , మహిళా భక్తులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తున్నాయని ప్రజల్లో ఐక్యతను సహకార గుణాన్ని , సమిష్టి భావనను వెల్లివిరిసేలా ప్రతిబింబిస్తున్నాయన్నారు పూజ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మోతరపు సుధాకర్,భాస్కర రావు,సతీష్,మధు ,నవీన్ , ప్రసాద్,విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన దగ్గుల శ్రీనివాసరెడ్డి జర్నలిస్టులు..



తల్లాడ, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్):తల్లాడ మేజర్ పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న పొన్నె శ్రీకాంత్, గోవర్ధన మౌనిక దంపతుల కుమారుడు మేధాన్స్ సాయి వెంకట్ మొదటి పుట్టినరోజు వేడుక ఆదివారం తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మేజర్ పంచా యతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, జ ర్నలిస్టు లు హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎండి బహుదూర్, గుడిపల్లి నారాయణ, సురేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నూతనకల్లులో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్న అడపా అనిల్ చౌదరి..



తల్లాడ, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి ఆదివారం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారించారు. నిమ్మకాయల శివ చేతికి గాయమై ఇబ్బంది పడుతుంటే ఈ విషయాన్ని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దృష్టికి తీసుకెళ్లి 2 లక్షల ఎల్ఓసి అందించారు. అదేవిధంగా పలువురు సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వరికొల్లి వంశీ, తదితరులు ఉన్నారు.

## మిస్ట్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు.



సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 15:(ప్రజాజ్యోతి) : సత్తుపల్లి పట్టణ పరిధిలోని మదర్ తెరిసా అటానిమస్ ఇంజనీరింగ్ కళాశాలలో సర్ డా"మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 వ జయంతి వేడుకలను ఇంజనీరింగ్ డే గా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ చలగాని సాంబశివరావు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య నిర్మాణ రంగంలో కీలకపాత్ర పోషించారని దేశంలోనే బహుళార్థక ప్రాజెక్టులో ఒకటైన నాగార్జునసాగర్ ప్రాజెక్టును రూపకల్పన చేసి నిర్మించారని ఈ ఘనతకు గుర్తింపుగా భారత ప్రభుత్వం వీరిని భారతరత్న పురస్కారంతో సత్కరించిందని ఆయన తెలిపారు. సర్" విశ్వేశ్వరయ్య 100వ జన్మదిన వేడుకకు గుర్తుగా భారత ప్రభుత్వం తమ ఫోటోతో కూడిన తపాలా బిళ్ళను ముద్రించి వాడుకోలోకి తీసుకొచ్చారని, వీరి సేవలు భారతదేశమే కాకుండా ఇతర దేశాలు కూడా ఉపయోగించుకున్నారని మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు కొనియాడారు. అనంతరం తన చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, డీన్ ఇంజనీరింగ్ డా"జాకీర్ హుస్సేన్, ఐక్యు ఏ.సి కోఆర్డినేటర్ డా"ఎం.వి రామచంద్రరావు, సివిల్ ఇంజనీరింగ్ ఇంచార్జ్ డా"ఎల్. సాయి ఇంద్రసేనారెడ్డి, వివిధ విభాగ అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితులను ఆదుకోండి ఉదారవాదాన్ని చాటండి

## ప్రముఖ వ్యాపారవేత్త ఈశ్వర ప్రగడ

ఖమ్మం, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి: మున్నేరు వరద ముంపు ఖమ్మం ప్రజలను అతలాకుతలం చేసిందని, ఈ వరద ముంపులో అనేకమంది ప్రజలు సర్వం పోగొట్టుకొని కట్టు బట్టలతో నిలిచారని అలాంటి వారిని ఆదుకోవడానికి పెద్ద మనసుతో దాతలు మరింత ముందుకు రావాలని ప్రముఖ వ్యాపారవేత్త హీరో హెూండా షోరూం అధినేత ఈశ్వర ప్రగడ హరిబాబు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ బెంగళూర్ అధ్యక్షులు పవిత్రన్ అందించిన ఆర్థిక సహకారంతో ఆదిత్య ఫౌండేషన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ పబ్బరాజు అచ్యుత రామారావు సేవాభావంతో వరద బాధిత విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. ఆదివారం స్థానిక వెంకటేశ్వర నగర్ ప్రాంతంలోని బీరప్ప గుడిలో బొక్కల గడ్డ తదితర ప్రాంత నివాసంలోని 104 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద పంపు నుండి ఇప్పుడిప్పుడే ప్రజలు కోలుకొని సాధారణ జీవన విధానంలోకి వస్తున్నారన్నారు. మానవత దృక్పథంతో బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బెంగళూరు అధ్యక్షులు పవిత్రన్, ఆదిత్య ఫౌండేషన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ పబ్బరాజు



అచ్యుత రామారావు వైద్యశాఖ రిటైర్డ్ ఉన్నతాధికారి డాక్టర్ సోమరాజు, సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర జైపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బోయినపల్లి కోటిరెడ్డి, నగర అధ్యక్షులు నూకల మోహన్, టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి, భువనవిజయం జిల్లా అధ్యక్షులు వేంకట రాణా ప్రతాప్, తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీరప్ప దేవాలయం కమిటీ చైర్మన్ దేవర వెంకన్న, రేగు లింగస్వామి, జెట్టి కృష్ణయ్య, నాలం సతీష్ ఆళ్ళ సాయికిరణ్, మారాటి ఆదయ్య, మోటే కుమార్, సైదులు, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కమ్యూనిస్టు యోధున్ని కోల్పోయింది.

కూసుమంచి సెప్టెంబర్15 ప్రజా జ్యోతి : దేశం మహా కమ్యూనిస్టు యోధున్ని కోల్పోయిందని నాయకన్ గూడెం జోన్ కన్వీనర్ కర్ణబాబు తెలిపారు.ఆదివారం మండలంలోని నాయకన్ గూడెం,ఈశ్వరమాధరం సిపిఎం గ్రామ శాఖల ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జోన్ కన్వీనర్ కర్ణ బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి చివరి క్షణం వరకు కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడిగా, పోరాట యోధుడిగా, ఎన్నో పోరాటాలను ,ఉద్యమాలను నిర్మించిన మహానేత, దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉండాలని, నిరంతరం బడుగు బలహీన వర్గాల ప్రయోజనాల కోసం ఆలోచించే మహా నేత ఏచూరి అని, ఆయన నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తూ.. మతతత్వ రాజకీయాలు దేశానికి ప్రమాదకరమని, ప్రజల్లో ఎప్పటికప్పుడు చైతన్యం రగిలిస్తూ దేశంలో ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉండాలని, మత రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని నిరంతరం ప్రజల స్వేచ్ఛ, సమానత్వం కోసం, నిరంతరం పోరాడే గొప్ప కమ్యూనిస్టు మహా యోధుడిన్ని భారతదేశం కోల్పోయిందని ,నేడు ఆయన మన ముందు లేదు అనే నిజాన్ని జీర్ణించుకోవడం కొంచెం కష్టమైన ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే మనం ఆయన అర్పించే నిజమైన నివాళి అన్నారు.ఈ



కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రేలా ఇంద్రారెడ్డి, కంచర్ల జగన్మోహన్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు మూడు గన్యా నాయక్, ఈశ్వరమాధరం గ్రామశాఖ కార్యదర్శి జంగిల్ సత్యనారాయణ, తోట కనకమ్మ, గడ్డం మురళి, సింగం సోమయ్య,కొత్త ఉపేందర్, సింగం కృష్ణంరాజు,కనకం వీరయ్య,రెడ్డెబోయిన చిన్న విరస్వామి,సూరోజు సైదులు,నాగరాజు, పార్టీ సానుభూతిపరులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 33 క్వింటాళ్ళ బియ్యం అందజేత..

తల్లాడ, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్): సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ ఆదేశాల మేరకు తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 33 క్వింటాళ్ళ (సాంబమసూరి) బియ్యాన్ని అందజేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మంలో మున్నేరు ఏరు పొంగి అనేకమంది నిరాశ్రయులయ్యారని, వారిని ఆదుకునేందుకు గ్రామస్తులందరం కలిసి ఈ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మానవసేవే మాధవ సేవగా భావించి, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్పందించిన గ్రామ రైతులకు, ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,



యువకులు, రైతులు మహిళలు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండు లక్షల సభ్యత్వం నమోదు కావాలి





ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి: ఖమ్మం జిల్లాలో బిజెపి సభ్యత నమోదు రెండు లక్షల దాటాలని బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు బెల్లం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర సభ్యత్వ ఇంచార్జ్ గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లాలో సుమారు రెండు లక్షల పైన సభ్యత్వ నమోదు జరగాలని, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి భారతీయ జనతా పార్టీ కుటుంబంలో సభ్యులు కావాలని కోరాలని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం సాధ్యమవుతుందని అన్నారు. మొన్న జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకున్నందునే భారతీయ జనతా పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేసి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులను భారతీయ జనతా పార్టీ నుండి గెలిపించడం జరిగిందని, మన పార్లమెంట్ సభ్యులు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కోసం ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తున్నారని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. వచ్చిన కార్యకర్తలతో అభయ్ పాటిల్ పార్టీ ప్రతిజ్ఞ చేయించారు.రాష్ట్ర క్రమశిక్షణ సంగం కమిటీ చైర్మన్ మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు మొగ్గ చూపుతున్నారు. కార్యకర్తలు ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని ఒక అవకాశం గా తీసుకొని ప్రజల వద్దకు చేరుకోవాలని కార్యకర్తలు కృషి చేస్తే తెలంగాణలో అధికారం మనదే అని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఖమ్మం జిల్లా లో పార్టీ విజయ ఢంకా మొగించాలి అంటే కార్యకర్తలు అందరూ కూడా ఈ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొని లక్ష్యాన్ని చేరుకోవాలని, ఈ సభ్యత్వ నమోదులో జిల్లా పార్టీ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నదని అన్నారు. కార్యకర్తలు కృషి చేస్తే ఎలా ఉంటుందో పార్లమెంట్ ఎన్నికలలో చూపించామని ఖమ్మం జిల్లాలో రాబోయే కాలంలో గెలుపే లక్ష్యం గా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు ఖమ్మం జిల్లా ఇన్చార్జి యడ్ల అశోక్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, నున్న రవి, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ పునరుద్ధరణ పనుల్లో వేగం పెంచాలి

**24 గంటల పాటు పనులు జరగాలి**

**తెలంగాణ రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**కూసుమంచి మండలం హట్యాతండా వద్ద**

**పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక పనుల**

**పురోగతిని పరిశీలించిన మంత్రి**





కూసుమంచి సెప్టెంబర్15 ప్రజా జ్యోతి : కూసుమంచి మండల పరిధిలోని పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక పునరుద్ధరణ పనులలో వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం మంత్రి పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి ప్రదేశంలో జరుగుతున్న పునరుద్ధరణ పనుల తీరును పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక వివరాలు, తాత్కాలికంగా చేపడుతున్న పనులు, శాశ్వత పునరుద్ధరణ పనులు, మొదలగు పనుల వాటిపై అధికారులతో మాట్లాడి, ప్రస్తుతం రైతులకు సాగునీరు అందించడానికి చేపట్టిన పనులలో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి సూచించారు. గండి పూడిక పనులు 24 గంటల పాటు జరగాలని, అవసరమైన మేర అదనపు యంత్రాలు, షిఫ్టులవారీగా కార్మికులు పనిచేసేందుకు ఏర్పాట్లు చేయాలని, కాల్వ తవ్వకం, లైనింగ్ పనులు సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ రావు, సంబంధిత అధికారులు, మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ మాదాస్.ఉపేందర్ నాయకులు ఎం.డి హాఫీజుద్ద్ న్, జొన్నలగడ్డ రవికుమార్, జూకూరి. గోపాలరావు, బజ్జూరి. వెంకటరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి ,సుధాకర్ రెడ్డి, రామ శ్రీను, భానోత్. రవి ,పెండ అంజయ్య, మొక్క ఉపేందర్, వీరన్న, నరేష్, భారీ వీరభద్రం, కొండ మైపాల్, అర్వపల్లి. జనార్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పాము కాటుతో మహిళ మృతి



పెనుబల్లి, సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి: పెనుబల్లి మండలం పాత కారాయి గూడెం గ్రామానికి చెందిన షేక్ హసీనా (భర్త చాంద్ పాషా) వయస్సు 25 సంవత్సరాలు, ఆదివారం మధ్యాహ్నం సమయంలో పాము కాటుకు గురై మరణించారు. షేక్ హసీనా ఇంట్లో ఉన్న వంటగది లో ఉన్న పప్పు బస్తాను తీస్తుండగా అక్కడే ఉన్న పాము హసీనా ను కాటు వేసింది. వెంటనే పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గం మధ్యలో కల్లూరు సమీపంలో మృతి చెందిందని మృతురాలు తల్లి తెలిపారు. విషయం తెలుసుకున్న విఎం బంజర ఎస్సై కే. వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నదాన కార్యక్రమం



పెనుబల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి: పెనుబల్లి మండల కేంద్రంలో పెనుబల్లి తూర్పు బజార్ వినాయక విగ్రహం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తిలింగయ్య, విఎం బంజర ఎస్ఐ వెంకటేష్ లు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు బొర్రా కోటేశ్వరరావు, మల్లెల రాజా, చిలుకుబత్తుల చెన్నారావు, బొర్రా కనకారావు, మోదుగుమూడి నరసింహారావు, మల్లెల కృష్ణ, బొర్రా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## జిట్టా బాలకృష్ణారెడ్డికి నివాళులు అర్పించిన కేటీఆర్

**యాదాద్రి భువనగిరి :** తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులు అర్పించారు. జిట్టా దశదినకర్మ, సంతాప సభకు హాజరైన కేటీఆర్ జిట్టా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, యువజన సంఘాల నాయకులు ఉన్నారు. కాగా, బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి.. గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొంతూ ఇటీవలే తుదిశ్వాస విడిచారు.

## నాగం జనార్దన్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగం జనార్దన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఆర్ పరామర్శించారు. కొద్ది రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడిన ఆయన చికిత్స అనంతరం కోలుకున్నారు. విషయం తెలుసుకున్న కేటీఆర్ గచ్చిబౌలిలోని నాగం జనార్ధన్ రెడ్డి నివాసానికి చేరుకొని నాగంను పరామర్శించి, ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు.

# నిబంధనలన్నీ తూచ్..

**వైరా, సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి):** ధనార్జనే ధ్యేయంగా కనీస విషయ పరిజ్ఞానం లేకున్నా వారు అమ్మినదే ఎరువులు, పురుగుమందులు.కనీస అర్హత లేకపోయినా ఎరువుల శాస్త్రీయ నామాలు తెలియకున్న ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రైతులకు కష్టాన్ని కాచేస్తున్న రైతు అగ్రో సేవా కేంద్రం పై తవ్వే కొద్ది తప్పులు,అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.రైతులు తెలిపిన వివరాల ప్రకారం గత ప్రభుత్వ హయాంలో మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన ఓ సీనియర్ బిఆర్ఎస్ నేత సహకారంతో సుమారు పది సంవత్సరాల క్రితం నుంచి ఖమ్మంలో నివాసం ఉంటూ బైపాస్ రోడ్డులోని ఓ కార్పొరేట్ కళాశాల సంబంధించిన బ్రాంచ్ కు ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి సర్టిఫికెట్లను ఉపయోగించి సుమారు ఐదు సంవత్సరాల క్రితం రైతు అగ్రో సేవా కేంద్రానికి అనుమతులను తీసుకున్నారని అంటున్నారు. అంతటితో ఆగకుండా సంబంధిత శాఖా జిల్లా స్థాయి అధికారులతో ఆర్థిక బంధాలను ఏర్పరచుకున్నారో ఏమోగానీ జిల్లాలోని ఏ రైతు సేవా కేంద్రానికి దిగుబడి కానంత యూరియాను మార్క్ఫెడ్ ద్వారా దిగుమతి చేసుకొని, రైతులకు ఎంఆర్పి రేట్లకు విక్రయిస్తే లాభాలు తక్కువ వస్తాయనీ భావించి ఓ ఫెర్టిలైజర్ షాప్ ద్వారానే కాకుండా ప్రైవేట్ వాహనాల ద్వారా ఇతర మండలాలకు అధిక ధరలకు సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనీ రైతులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిబంధన ప్రకారం డిగ్రీ అర్హత,బిఎస్సి అగ్రికల్చర్ రసాయన శాస్త్ర అర్హత సాధించిన వారికి మాత్రమే ఎరువులు,విత్తనాలు ఇతర రసాయనిక మందుల దుకాణాల నిర్వహణకు అనుమతి ఉంటుంది.ఎవరు సర్టిఫికెట్ ద్వారా లైసెన్స్ పొందారో వారే టెక్నికల్ పర్సన్ గా దుకాణాల్లో ఉండి రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది.దుకాణాల తనిఖీ సమయంలో టెక్నికల్ పర్సన్ లేకుండా విక్రయాలు జరిపితే శిక్ష 6ఏ యాక్ట్ కింద కేసు నమోదు చేయవచ్చు.కానీ ఈ అగ్రో రైతు సేవ కేంద్రంలో మాత్రం సొమ్ము ఒకరిది సోకొకరిది అన్నట్టుగా సర్టిఫికెట్ కలిగిన వ్యక్తి ఎక్కడో ఉంటాడు.ఇక్కడ కనీసం పదవ తరగతి పాస్ కాని వారు కూడా దుకాణాన్ని నిర్వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.అయినా సంబంధిత శాఖ అధికారి చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావట్లేదని రైతులు వాపోతున్నారు.అంతేకాకుండా యూరియా బస్తా రూ.265 విక్రయించాల్సి ఉండగా రూ.290-300 వరకూ అధిక ధరలకు విక్రయించడమే కాకుండా ఎరువులు అమ్ముతున్న డీలర్ బిల్లుపై ఒక రేటు వేస్తూ దాని వెనకాల మరో ధరను వేస్తున్నారని వారంటున్నారు.అధిక ధరలకు ఎరువుల విక్రయాలు జరుగుతున్న విషయం వ్యవసాయ శాఖ అధికారికి ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం శూన్యమని రైతులు తమ గోడును వెల్లపుచ్చుతున్నారు.ఇక్కడ కనీసం స్టాక్ బోర్డు ఖాళీగా ఉంటుందని ఆరోపిస్తున్నారు.ఏ రైతుకైనా ఎరువులు విక్రయాలు జరపాలంటే తప్పనిసరిగా పాయింట్ ఆఫ్ సేల్ (పివోఎస్) యంత్రం ద్వారా ఎరువులు విక్రయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే.ఈ యంత్రాల ద్వారా అమ్మితేనే కేంద్రం నేరుగా నగదు బదిలీ విధానంతో కంపెనీలకు రాయితీలను జమ చేయనుంది.వ్యవసాయ శాఖ అధికారి తనిఖీ చేసినప్పుడు అక్కడ ఉన్న నిల్వలు పీవోఎస్ యంత్రంలో కనిపించే నిల్వలతో సరిపోవాలి.తేడాలుంటే వెంటనే లైసెన్సు రద్దు చేసే అధికారం ఉంది.ఎరువులు కొన్న రైతుకు తప్ప నిసరిగా వెంటనే రశీదు ఇవ్వాల్సి ఉంటుంది.ఎరువులు విక్రయిస్తే తప్పని సరిగా రైతు వేలిముద్ర,ఆధార్ నెంబర్‌ను పివోఎస్ మిషన్‌లో అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.కానీ ఈ అగ్రోస్ రైతు సేవ కేంద్రం నడుపుతున్న వ్యక్తి మాత్రం గ్రామంలో తనకు అనుకూలమైన వారికి ఇంటికి పివోఎస్ యంత్రంతో వెళ్లి మరి కుటుంబ సభ్యులు,వేలి ముద్రలు,ఆధార్ కార్డులను అప్లోడ్ చేయడానికే ఒక మనిషిని ఏర్పాటు చేసుకున్నారని రైతులంటున్నారు.గ్రామంలో ఉన్న అగ్రో రైతు సేవ కేంద్రాన్ని రాజకీయ,ఆర్థిక పలుకుబడి ఉన్న ఓ ఫెర్టిలైజర్ షాప్ యజమాని నడిపిస్తున్నాడని సంబంధిత శాఖ అధికారికి తెలిసిన చర్యలు తీసుకోవడమే కాకుండా, అదే ఫెర్టిలైజర్ షాపులో కూర్చొని అగ్రో సేవా కేంద్రానికి షోకాజ్ ఇచ్చారంటే వారి మధ్య ఉన్న ఆర్థిక బంధం ఏ పాటితో అర్థం చేసుకోవచ్చని రైతులంటున్నారు.అగ్రో రైతు సేవా కేంద్రం తో పాటు మరో ఫెర్టిలైజర్ షాప్ మీద కూడా ఆరోపణలు వస్తే ఒక్కళ్ళకే షోకాజ్లు ఇవ్వటం అంతుచిక్కని ప్రశ్నగా మారిందని వారు అంటున్నారు.మండలలో ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సంబంధిత శాఖ అధికారికి నాలుగైదు కిలోమీటర్లు దూరంలో ఉన్న రైతు అగ్రో సేవా కేంద్రంలో ఏం జరుగుతుందో ఎవరో ఫిర్యాదు చేస్తే గాని తెలియలేదంటే నమ్మశక్యంగా లేదని వారు అంటున్నారు.గత కొన్ని ఏండ్లుగా అక్రమ మార్గంలో రైతుల కష్టాన్ని కాజేస్తున్న అక్రమార్కులపై కనీసం ఇప్పుడైనా సంబంధిత శాఖ అధికారులు తీసుకుంటున్న జీతానికైనా విలువ ఇచ్చి లోతుగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్ట్



హైదరాబాద్ : బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యలో స్థానికత నిర్ణయించటానికి జీవో నంబర్ 33ని ఉప సంహరించి, కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చెస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ నుంచి మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి బయలుదేరారు. వారిని పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. అంతకు ముందు తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్ట డికి సిద్ధమైన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదంచోటు చేసుకుంది .

## నా కొడుక్కి డెంగ్యూ..

## కార్యదర్శే బాధ్యుడు.. కలెక్టర్‌కు ఓ తండ్రి ఫిర్యాదు

**గతంలో డెంగ్యూతో కూతురిని కోల్పోయా..**

**పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి**



'నా కుమారుడికి డెంగ్యూ సోకింది. పంచాయతీ కార్యదర్శి మురుగు కాలువలు శుభ్రం చేయించకపోవడంతో దోమలు విజృంభించి రోగాలు సోకుతున్నాయి. మరొకరు డెంగ్యూ బారిన పడకుండా పారిశుధ్య పనులు చేపట్టి సదరు కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి' అని ఆదిలాబాద్ జిల్లాలో ఓ బాధితుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. వివరాలు ఇలా.. తాంసి మండలం బండల్‌నాగాపూర్‌లోని తన ఇంటి పరిసరాల్లో 9 నెలలుగా పారిశుధ్య పనులు చేపట్టడం లేదని పోతెమ్ నవీన్ తెలిపాడు. ఇదే విషయాన్ని జూలై 7న కార్యదర్శి హమీద్ దృష్టికి తీసుకెళ్లితే.. మురుగు కాల్వలు ఆన్‌లైన్ కాలేదని సమాధానం ఇచ్చాడని, ఫలితంగా ఈ నెల 9న తన కొడుకు వృషీన్ డెంగ్యూ బారిన పడినట్టు పేర్కొన్నాడు. చికిత్సకు రూ.57 వేలు ఖర్చు అయిందని తెలిపాడు. గతంలో తన కూతురు వైశాలి (7) కూడా డెంగ్యూతోనే మృతి చెందిందని వాపోయాడు. తన కొడుకు డెంగ్యూ బారిన పడటానికి కారణమైన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశాడు.